# ప్రజాజ్యోతి



## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

ఆదివారం 9-11-2025 పేజీలు : 7




ఎంజీఎంలో సూది ఉంటే..


# దూది లేదు

- ప్రభుత్వాలు మారిన ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి మారడం లేదు
- పెద్దాసుపత్రిలో సమస్యల తిష్ట
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**వరంగల్ సిటీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి):** ఒకప్పుడు ఉత్తర తెలంగాణకే తలమానికంగా నిలిచిన ఎంజీఎం ఆసుపత్రిలో నేడు సూది ఉంటే.. దూది లేని పరిస్థితి నెలకొందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తెలంగాణ జాగృత్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఎంజీఎంలో తిష్ట వేసిన పలు సమస్యలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పాలకులు ప్రజలను అంధకారంలోకి నెట్టేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎంజీఎం ఆస్పత్రిలో గత మూడు సంవత్సరాలుగా కొత్త పరికరాలు కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొందన్నారు.

వివరాలు 3లో...





చిన్ననీటి వనరుల..

# సర్వేకు గ్రీన్‌సిగ్నల్

**నీటి వనరుల లభ్యత, పంటల సాగుపై ఐదేళ్లకోసారి సర్వే**

- సర్వే కోసం వ్యవసాయ, పంచాయతీ, రెవెన్యూ శాఖల సిబ్బంది నియామకం
- ఈ నెల మూడో వారంలో మొదలు కానున్న సర్వే

**వరంగల్ :** గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో చిన్న నీటి వనరుల సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నీటి వనరుల లభ్యత, తద్వారా ఎంత మొత్తం విస్తీర్ణంలో పంటలు సాగవుతున్నాయో సర్వే చేపడుతారు. ఆ మేరకు జిల్లాలో గల రెవెన్యూ గ్రామాల పరిధిలో సర్వే నిర్వహించేందుకు ఒక్కో ఎన్యూమరేటర్‌ను నియమించారు. 47 మంది వ్యవసాయ విస్తీర్ణాధికారులు, 107 మంది గ్రామ పంచాయతీ అధికారులు, 49 మంది పంచాయతీ కార్యదర్శులు, ముగ్గురు ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. సర్వే చేపట్టేందుకు శిక్షణ తరగతులు నిర్వహిం చనున్నారు. అనంతరం ఈ నెల మూడో వారం నుంచి అన్ని గ్రామాలు, పట్టణాల్లో సర్వే నిర్వహించ నున్నారు. మూడు మాసాల క్రితమే కేంద్ర ప్రభుత్వం సర్వే చేయాలని ముఖ్య ప్రణాళికశాఖాధికారులను ఆదే శించింది. ఈ సర్వే కోసం రాష్ట్ర ప్రభుత్వ పరి?ధిలో పం చాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందిని వినియోగించుకోవాల్సి ఉంటుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంలో జాప్యం చేసింది. అప్పటి వరకు మండలాల్లో పనిచేస్తున్న మండల పరిషత్ గణాంకశాఖ అధికారులు రెండు గ్రామాల్లో సర్వే చేయాలని పీవో సూచించడంతో సర్వే మొదలు పెట్టారు. గ్రామాలు, పట్టణాల్లో ఉండే నీటి వనరుల లభ్యత, తద్వారా సాగవుతున్న పంటల వివరాలను సేకరించాలని ఆదేశిం చారు. ప్రతీ ఐదేళ్లకోసారి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో గల చిన్ననీటి వనరులైన చెరువులు, కుం టలు, బావులు, బోరు బావులు, ఎత్తిపోతల పథకాల్లో ఉన్న నీటి లభ్యత, సాగవుతున్న పంటల వివరాల గురించి సర్వే చేస్తారు.

## మనుస్ హెచ్‌హెచ్‌ఓసీ సంస్థ సేవలను అభినందించిన కలెక్టర్



4 లో..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 08,(నవంబర్):** హన్మకొండలోని శిశు గృహంలోని పిల్లలకు గత రెండు సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న మనుస్ హెచ్‌హెచ్‌ఓసీ సంస్థ సేవలో భాగంగా పిల్లలకు ఆటవస్తువులు, పోషకాహారం, డైపర్లు ఫిజియోథెరపీ సేవలు అందిస్తూ వస్తోంది.

# జఫర్ గడ్ మండలం కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు

**ప్రజా జ్యోతి జఫర్ గడ్నవంబర్ 08:** శనివారం జఫర్ గడ్ మండల కేంద్రం లోని గాంధీ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నేబోయిన బిక్షపతి హాజరై కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నేబోయిన బిక్షపతి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ, ఏ ముఖ్యమంత్రి చేయని ,సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ సమయపాలన పాటిస్తూ తెలంగాణ ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ పొందుతున్న వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ మాజీ వైస్ చేర్మెన్ మారపెల్లి ప్రభాకర్, తాటికాయల రాజేందర్,గ్రామశాఖ అధ్యక్షులు నీలం సారంగం మంచాల అనిల్ మాజీ ఎంపీటీసీ జ్యోతి యాకన్న తోట శంకర్ తాటికాయల ఎల్లయ్య మండల కాంగ్రెస్ నాయకులు కుల్ల రాజు మాజీ సర్పంచ్ బానోత్ లచ్చిరాం నాయాక్ మాజీ ఉప సర్పంచ్ సింగారపు వెంకట



నర్సయ్య కాంగ్రెస్ నాయకులు పట్టపురి కృష్ణ ఎండి దస్తగిరి ఎండి మహబూబ్ అలీ అరకాల సోమశేఖర్ మారపెల్లి బాబు నంచర్ల కోటి తాటికాయల యాకయ్య బానోత్ రవి బైరి అనిల్ గుడ్డెటి ఎల్లయ్య తాటికాయల కర్రే సాయిలు ఇల్లందల యాకనాథం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో సంబరాలు**

**ఖానాపూర్, నవంబర్ 08: (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండల కేంద్రంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరి బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చుతూ, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శాఖమూరి హరిబాబు మాట్లాడుతూ.. ప్రజా పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషించిన రేవంత్, రాబోయే కాలంలో రాహుల్ గాంధీని భారత దేశ ప్రధానిగా భావితరాలకు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ముస్తఫా, బీసీ



సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్, నాయకులు వెంకటప్రసాద్, జ్యోతి నేని వేణు కృష్ణ తదితరులున్నారు.

# రేషన్ షాపులో బ్యాగుల పంపిణీ: పేదల సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యత

**– నెక్కొండ మండలం చంద్రుగొండలో కార్యక్రమం**

**నెక్కొండ, నవంబర్ 8:(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, నిత్యావసర సరుకులను సకాలంలో అందించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా, నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలోని రేషన్ షాపు వద్ద బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందించబడిన బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేరేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న నమ్మకానికి, నిబద్ధతకు నిదర్శనం అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్,



గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గోక అనిల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి రాజశేఖర్, నాయకులు బోనగిరి శివ, రాళ్ల బండి కిషోర్, ఎర్ర విజేందర్, అనుముల సోమిరెడ్డి, బత్తిని శ్రీధర్, ఛిద్రబోయిన సారయ్య, వడ్డే ముత్తిలింగం, తిప్పని కోటేశ్వర్, దాసరి సతీష్, మంచాల యోగేశ్వర్, బాకీ కరుణాకర్, దాసరి రమేష్, దాసరి సాంబయ్య, సిరిబొమ్మల అశోక్, కంకణాల మహేందర్, కంకణాల అజయ్, బాకీ మహేష్, బక్కి రాజేందర్, బత్తుల ఎల్లస్వామి, మాంకాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్

**టేకుమట్ల నవంబర్ 8 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని ఆశిరెడ్డిపల్లి అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో చిట్యాల వినయ్ కుమార్ సుప్రజ దంపతుల కుమారుడు విహన్ చాణక్య మొదటి పుట్టిన రోజు వేడుకలకు హాజరై చిరు కానుక అందించి ఆశీర్వదించి శుభాకాంక్షలు



తెలియజేసినా బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి రిపోర్టర్ గొల్లపెల్లి సంతోష్ గౌడ్ దాసారపు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం గుద్దుకొని నా కొడుకు మృతి చెందాడు

**- పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మృతిని తండ్రి షేక్ యాకుబ్**

**పర్వతగిరి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన పై మృతుని తండ్రి షేక్ యాకుబు పర్వతగిరి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు. మహబూబాబాద్ గూడూర్ గ్రామానికి చెందిన మృతుడు సాహెల్ (23) మొబైల్ షాప్ నిర్వహించే వారని, తన కొడుకు తేదీ 7. 11. 2025 రోజున గవిచర్ల గ్రామంలో వారి బంధువుల వివాహానికి హాజరై వివాహ అనంతరం తేదీ8.11.2025 తెల్లవారుజామున 02.00 గంటలకు తన స్వగ్రామానికి బయలుదేర గా



మార్గమధ్యలో ఏనుగల్ వద్ద గుర్తుతెలియని భారీ వాహనం తను ప్రయాణిస్తున్న %ూ 26 +% 3933 హుండాయ్ వెన్యూ కారును గుద్ది తీవ్ర గాయాలు అయి చనిపోయినాడు అని ఫిర్యాదు పై పర్వతగిరి ఎస్ ఐ ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నల్లబెల్లి/నవంబర్ 8( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి



ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై, కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, ఆయన నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయి అని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో కలసి సీఎం నాయకత్వాన్ని బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, మండల ఉపాధ్యక్షులు పెంతల కొమురారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్, ఎస్టి సెల్ అధ్యక్షులు భుక్య భావుసింగ్, మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలోత్ చరణ్ సింగ్, మండల కార్యదర్శి మామిండ్ల కొమురయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల రవి, నాయకులు గద్దల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిష్య పండితులకు బిరుదులతో సన్మానం

**పాలకుర్తి నవంబర్ 08/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఆగమ జ్యోతిష్య పండితులు దేవగిరి సంతోష్ శర్మ,దేవగిరి శ్యామ్ శర్మ లను కాంచీ కామకోటి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి బిరుదులతో ఘనంగా సన్మానించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా కేంద్రం ఎస్ఎన్పి అగ్రహారంలో శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి శతాబ్ది మహోత్సవాలు ఈనెల 3 నుండి 7 వరకు ఐదు రోజుల అత్యంత వైభవంగా నిర్వహించిన



మహోత్సవాల లో మహారుద్రాభిషేకం, కోటికుంకుమార్చన,శతచండీ యాగం, మహాకుంభాభిషేకం వంటి శైవాగమ ఆచారాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో శ్రీ కాంచీ కామకోటి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు స్వయంగా పాల్గొని యాగ ఆచార్యులుగా వ్యవహరించిన ప్రముఖ ఆగమ జ్యోతిష్య పండితులు దేవగిరి సంతోష్ శర్మ కి శైవాగమ విజ్ఞాన భాస్కర శ్యామ్ శర్మ కి “శైవాగమ ధర్మాచరణ శ్రీకర” అనే గౌరవ పీఠాధీశ్వరులు బిరుదులను ప్రదానం చేశారు.

# ఎంజీఎంలో సూది ఉంటే.. దూది లేదు

**- పెద్దాసుపత్రిలో సమస్యల తిష్ట**

**- ప్రభుత్వాలు మారిన ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి మారడం లేదు**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**





వరంగల్ సిటీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి): ఒకప్పుడు ఉత్తర తెలంగాణకే తలమానికంగా నిలిచిన ఎంజీఎం ఆసుపత్రిలో నేడు సూది ఉంటే.. దూది లేని పరిస్థితి నెలకొందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఎంజీఎంలో తిష్ట వేసిన పలు సమస్యలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పాలకులు ప్రజలను అంధకారంలోకి నెట్టేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎంజీఎం ఆస్పత్రిలో గత మూడు సంవత్సరాలుగా కొత్త పరికరాలు కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు మహిళా మంత్రులున్నప్పటికీ మహిళా ప్రసూతి ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఎంజీఎంలో ఇదే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. పర్యటించిన జిల్లాల్లో టేక్ టేక్ యాక్షన్ రిపోర్టుతో కార్యచరణ చేయనున్నట్లు కవిత ప్రకటించారు.

# సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా రాపర్తి రాజు, సుంచు విజేందర్ ఎన్నిక

**-9 మందితో జిల్లా ఆఫీస్ బేరర్స్25 మందితో నూతన జిల్లా కమిటీ**




ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 08:జనగామ: సీఐటీయు జిల్లా 4వ మహాసభ విజయవంతం జరిగింది సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రమ సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు పుప్పాల శ్రీకాంత్ బి మధు యాటల సోమన్న రాష్ట్ర కేంద్రం నుండి ముఖ్యఅతిథిగా హాజరుకాగాఈ మహాసభలో నూతన జిల్లా కమిటీ ఆఫీస్ బేరర్స్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.సిఐటియు జిల్లా అధ్యక్షులుగా రాపర్తి రాజుజిల్లా కార్యదర్శి గా సుంచు విజేందర్ కోశాధికారి గా అన్నెబోయిన రాజు ఉపాధ్యక్షులుగా చిట్యాల సోమన్న ,కోడెపాక యాకయ్య ,పొదల నాగరాజు, సహాయ కార్యదర్శులుగా బస్వ రామచంద్రం ,బూడిద ప్రశాంత్, బైరగొని అంజుమ్ లు ఎన్నిక కాగాజిల్లా కమిటీ సభ్యులుగా జోగు ప్రకాష్ తాండ్ర ఆనందం బత్తిని వెంకన్న గుండెబోయిన రాజుమాచర్ల కుమారస్వామి, నీల శ్రీనివాస్గంగరబోయిన మల్లేష్ రాజు కచ్చగల్ల వెంకటేష్ఎండి మైముదా బోట్ల వెంకటేష్ జోగు కళమ్మ తో పాటు చిల్పూరు తరిగొప్పుల నర్మెట కొడకండ్ల హమాలి రంగం కు కో ఆప్షన్ కేటాయించడం జరిగింది.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాపర్తి రాజు సుంచు విజెందర్ మాట్లాడుతూ మహాసభలు విజయవంతం చేసిన కార్మికులకు శ్రేయోభిలాషులకు అభినందనలు తెలుపుతూ జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా ఎగ్జామ్ ప్యాడ్, పెన్నుల పంపిణీ



**పర్వతగిరి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పర్వతగిరి కస్తూర్బా హాస్టల్ లోని టెన్త్ క్లాస్ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాటోత్ శ్రీనివాస్ నాయక్ మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ప్రజాపాలనలో తనదైన శైలి ప్రదర్శిస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని అని కొనియాడారు. గత ప్రభుత్వ పాలనలో ఏనాడూ కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా ఫార్మ్ హౌస్ లకే పరిమితమైనటువంటి ముఖ్యమంత్రిని చూశాము. కానీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెం సుధాకర్, సర్వర్, కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్, రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అబర్ల రవి, మహిళా నాయకురాలు సుల్తానా, కొమురయ్య, జంగ మల్లికార్జున్, బొట్ల కనకరాజు, జంగా సాంబయ్య, మనీ, స్పెషల్ ఆఫీసర్ నర్జియ, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బుగులోని వెంకన్న స్వామికి కానుకగా 50వేల రూపాయలు

**మొక్కిన కోరిక తీరింది కనుక స్వామివారికి మొక్కులు చెల్లించిన భక్తురాలు**



**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్08:** రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో కొండల్లో వెలిసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి హుండీలో భక్తురాలు రూ.50 వేలు కానుకగా వేశారు.జాతర బ్రహ్మోత్సవాలు ఐదు రోజుల నుండి అంగరంగ జరుగుతున్నాయి.కోరిన కోర్కెలు తీర్చే బుగులోని వెంకటేశ్వర స్వామి వారిగా విరాజిల్లుతున్నాడు.ఈ క్రమంలోనే శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన దంపతులు పల్నాటి శ్రీధర్, వినోద లు గత ఎడాది తమ కూతురు నిఖిత కు ప్రభుత్వ ఉద్యోగం రావాలని మొక్కుకోవడం వేస్తె హుండీలో రూ.50 వేలు వేస్తానని మొక్కు కోవడం,ఈ సంవత్సరం ఉద్యోగం రావడంతో మొక్కిన మొక్కు ప్రకారం హుండీలో కానుకను సమర్పించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, ఈవో బిల్లా శ్రీనివాస్ లు వారికి శాలువాతో సన్మానం చేశారు.

# తిమ్మాపురంలో ఘనంగా 'ఏనుముల రేవంత్ రెడ్డి'జన్మదిన వేడుకలు

**- బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు**

**- రాష్ట్రానికి మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం రేవంత్ రెడ్డికి ఇవ్వాలి**

**- గ్రామ పార్టీ అధ్యక్షుడు దబ్బేట సారంగం యూత్ అధ్యక్షుడు ఉడుత అనిల్**



**సంగెం,నవంబర్08(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రానికి మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం రేవంత్ రెడ్డికి ఇవ్వాలని తిమ్మాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దబ్బేట సారంగం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉడుత అనిల్ యాదవ్ అన్నారు.శనివారం రోజున గ్రామంలో రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చెసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని,అన్ని వర్గాల ఆశీస్సులు ఉన్న మన ముఖ్యమంత్రికి భగవంతుడు గట్టి బలం,సంకల్పం అందించాలని అన్నారు.ఈ రాష్ట్రానికి మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం రేవంత్ రెడ్డికి ఇవ్వాలి' అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల రాజు,మెడిది సదానందం,పోశాల ప్రభాకర్,కాగితాల దర్మయ్య,పరికి శ్రీనివాస్,దబ్బేట రాజు,పోలబోయిన రాజు,దబ్బేట యాదగిరి,వేల్పుల యాకయ్య,అనిల్,జూపాక కుమారస్వామి, పండుగ యాదగిరి, కోల్కనూరియాకయ్య,కోల్కనూరి రవి,కమ్మల బద్రి,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,నవంబర్ 8ః** శనివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా డిస్టిక్ కన్వీనర్ చిట్యాల అఖిల్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అయినప్పటి నుండి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో మహిళల కోసం దూర ప్రాంతాలకు వెళ్లడానికి ఉచిత బస్సు అయితేనేమి ఉచిత కరెంటు అయితేనేమి రైతులకు రుణమాఫీ అయితే నేమి పేద ప్రజలకు రేషన్ కార్డు లిస్టు సన్నబియ్యాన్ని ఇస్తూ పేద ప్రజలు కడుపునిండా భోజనం పెట్టే కార్యక్రమం తో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లాంటి అనేక మైనటువంటి పథకాలను ప్రజలకు అందుబాటులో తీసుకువస్తూ ప్రజల పాలన చేస్తూ బలహీన వర్గాల ప్రజలకు




వెన్నంటుంటూ రేపు రాబోయే రోజులలో 42% బీసీలకు ఇవ్వాలని ఒక కృత నిశ్చయంతో ముందుకు వెళుతున్నటువంటి రేవంత్ రెడ్డి గారు మరి వారి యొక్క జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు పోతర్ల ప్రేమ్ కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అసెంబ్లీ కోఆర్డినేటర్ తిలక్ చారి, రాజు,అనూప్, ప్రవీణ్, భాస్కర్, స్వాతి కిరణ్, రాజబాబు, రాజేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీవాణి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి

## శ్రీవాణి కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుంట్ల కవిత

**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (ప్రజా జ్యోతి) :** శనివారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండ నగరంలో వరద బాధితులను పరామర్శించారు వరద బాధితులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం తక్షణమే అందజేయాలని అన్నారు అనంతరం పరకాల మండలం మల్లక్కపేట గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న శ్రీవాణి కుటుంబ సభ్యులను కల్వకుంట్ల కవిత పరామర్శించారు ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు విలువ ఇవ్వటం లేదు. అనిఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు చదువుకునే వెల్ఫేర్ హాస్టల్స్ సరిగా నడుస్తలేవు. అని అన్నారు.అద్దె భవనాల్లో ఉన్న హాస్టల్స్ కు రెంట్లు కూడా కట్టకుండా ఇబ్బంది పెడుతున్నారు. గతంలో హాస్టల్స్ లో కౌన్సిలర్లు ఉండేవారు. వారు పిల్లలకు ఒత్తిడి లేకుండా చేసేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఈ రెండేళ్లలో దాదాపు 100 మంది పిల్లలు సూసైడ్ చేసుకున్నారు. ఏ ఆత్మహత్యలకు కారణం రాష్ట్ర ప్రభుత్వమే నని అన్నారు మొన్న హుజురాబాద్ లో శ్రీవర్షిత, పరకాలలో శ్రీవాణి ఒకే పరిస్థితిలో



చనిపోయారు.మగ పిల్లలు, ఆడ పిల్లలు చాలా మంది 8, 9 తరగతి చదివే పిల్లలు సూసైడ్ చేసుకుంటున్నారు. డీజీపీ ఈ ఆత్మహత్యలపై సీరియస్ గా ఎంక్వైరీ చేయాలి. పిల్లల మరణాలకు కారణాలను తెలుసుకోవాలి. అని అన్నారు విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని మళ్లీ గురుకులాల్లో ఆత్మహత్యలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మనుస్ హెచ్‌హెచ్‌ఓసీ సంస్థ సేవలను అభినందించిన కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 08,(నవంబర్):** హన్మకొండలోని శిశు గృహంలోని పిల్లలకు గత రెండు సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న మనుస్ హెచ్‌హెచ్‌ఓసీ సంస్థ సేవలో భాగంగా పిల్లలకు ఆటవస్తువులు, పోషకాహారం, డైపర్లు మరియు ఫిజియోథెరపీ సేవలు అందిస్తూ వస్తోంది. అదే సేవా భావంతో శనివారం రోజు హనుమకొండ శిశు గృహానికి ఐదు ఉయ్యాలలను అందించింది.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీమతి స్నేహ శబరీష్ , జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి కె. జయంతి, స్టాఫ్ ప్రవీణ్, చైతన్య, మాధవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ , జిల్లా సంక్షేమ అధికారి మరియు శిశు గృహ సిబ్బంది మనుస్ హెచ్‌హెచ్‌ఓసీ సంస్థ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా మనుస్ హెచ్‌హెచ్‌ఓసీ సభ్యులు మహేశ్వరం లకేష్ మరియు వెల్దండి మహేష్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.
సహాయంకోసంవెబ్‌సైట్: సంప్రదించాలని తెలిపారు.



# పని హక్కులను కాపాడాలంటూ డిమాండ్

## - ఉపాధి హామీ చట్టాన్ని కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం




**హసన్‌పర్తి,నవంబర్-8(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో ఉపాధిహామీ పథకంలో పనుల కేటాయింపులు భారీగా తగ్గిపోవడం వల్ల పేద కార్మికులకు వందల కోట్లు నష్టం జరుగుతోందని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ఆరోపించారు. హక్కుగా పొందాల్సిన ఉపాధి హామీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగున ఉల్లంఘిస్తూ పేదల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు.శనివారం హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో డిబిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన చుంచు రాజేందర్ మాట్లాడుతూ, “రాష్ట్రంలో 50 లక్షల కూలీలకు 12 కోట్ల పని దినాలు అందించాల్సిన ప్రభుత్వాలు, కేవలం 6 కోట్ల పని దినాలు మాత్రమే కల్పించాయి. ఇది రాజ్యాంగబద్ధంగా అమల్లో ఉన్న ఉపాధి హామీ చట్టానికి విరుద్ధం. ఇది స్పష్టమైన వివక్షత”అని పేర్కొన్నారు.ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారమే రాష్ట్రంలో పని దినాలు 40 శాతం క్షీణించాయని చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని ప్రజల కోసం తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడకుండా, కూలీల అన్యాయంలో భాగస్వామిగా మారడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కూలీల తరఫున ప్రభుత్వాలపై పోరాటం ముమ్మరం చేయాలని, ప్రతి కూలీకి 100 రోజుల హామీ పనిని హక్కుగా నిర్ధారించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బోతు రాధ, హసన్‌పర్తి మండల కార్యదర్శి అడేపు రమ, కమల, కిష్టాది రమ, వినోద, సరోజన, అపర్ణ, రాజవీరు, కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి: నవంబర్ 8 , (ప్రజా జ్యోతి )ః** ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని భీమదేవరపల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పంచలంచలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలు అందిస్తూ ప్రజల మొన్ననలు పొందుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థాన చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా , భీమదేవరపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప గణబోయిన కొమురయ్య , పొన్నాల మురళి , గజ్జెల రమేష్ , సుదర్శన్ రెడ్డి, జైపాల్ రెడ్డి , చిట్కూరు రామచంద్రం , గట్టు ప్రభాకర్ ,బొల్లంపల్లి షడ్రక్ మహేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాల లో కోలాహలంగా ముగిసిన 11వ జోనల్ క్రీడలు

**కళాశాల ప్రిన్సిపాల్ సరిత-క్రీడా స్ఫూర్తిని చాటుకున్న విద్యార్థులువిజేతలకు బహుమతులను ప్రధానం**





**రాయపర్తి, నవంబర్ 8 ప్రజా జ్యోతి** :రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 6 నుండి ప్రారంభమైన 11 వ జోనల్ క్రీడా పోటీలు శనివారం కోలాహలంగాముగిసాయి.చివరి రోజు క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రాయపర్తి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత తో పాటు వరంగల్ హనుమకొండ జిల్లాలకు చెందిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో భాగంగాఅండర్ 14 అథ్లెటిక్స్ ఇండివిద్యువల్ ఛాంపియన్షిప్ తొర్రూర్ సంకీర్తన, అండర్17 చందన శ్రీ మడికొండ , అండర్ 19 అశ్విని మహబూబాబాద్ 2 గెలుపొందారు. అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ లో అండర్ 14 తొర్రూర్, అండర్ 17 మడికొండ, అండర్ 19 మడికొండ పాఠశాలలు అథ్లెటిక్ ఓరల్ ఛాంపియన్షిప్ అయ్యారు. గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్ 14 రాయపర్తి,అండర్ 17 పరకాల అండర్ 19 రాయపర్తి గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచారు. గేమ్స్ అండ్ అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ గా అండర్ 17 మడికొండ అండర్ 19 రాయపర్తి పాఠశాలలు విజేతలుగా నిలిచారు. అథ్లెటిక్ అండ్ గేమ్స్ అండర్ 14,17 అండ్ 19 ఓరల్ ఛాంపియన్షిప్ రాయపర్తి గెలుపొందింది. కోకో కబడ్డీ చెస్ క్యారమ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరితా మాట్లాడుతూ ఈనెల 6 నుండి ప్రారంభమైన 11 వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఎంతో విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ క్రీడా పోటీలకు 14 పాఠశాల నుండి 1190 మంది విద్యార్థులు పాల్గొన్నారు క్రీడా పోటీలను నిర్వహించామని తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఎంతో గొప్పగా క్రీడలను ఆడారని తెలిపారు.ఈ క్రీడా పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడా పోటీల పర్యవేక్షణలో భాగంగా జెడ్ ఓ విద్యా రాణి కీలక పాత్ర వహించారు.

# సి ఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (నవంబర్ 08)**:మండలకేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నీల రాజు ఆధ్వర్యంలో శనివారం సి ఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్, పండ్లు పంపిణి చేశారు.అనంతరం నాయకులు మాట్లాడారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం సి ఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించకుండా దశల వారిగా అమలు చేస్తున్నారన్నారు. చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతి పక్ష నాయకులు అసత్యపు ప్రచారలు చేస్తున్నారని విమర్శించారు.ఎన్ని ఆటంకాలు వచ్చిన ప్రజలకు ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తక్కళ్లపల్లి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి మండ రవి, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రఫీ, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్,టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము,నాయకులు ధర్మారావు, మహేందర్, శివారెడ్డి,ప్రకాష్ రావు,శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కుమారస్వామి,నరేష్, వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

**రాయపర్తి నవంబర్ 8 ప్రజా జ్యోతిః**
మండల కేంద్రం లోని పరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఐకెపి , పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వాహకులకు తగు సలహా సూచనలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని చెత్తాచెదారం లేకుండాచూడాలని అన్నారు. అనంతరం ఆరబోసిన ధాన్యాన్ని 17% లోపు తేమ ఉండేలా చూసి కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలలో విక్రయించుకొని మద్దతు ధరనుఅందాలన్నారు. ప్రభుత్వం రైతులకు ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలను అందిస్తున్నది అన్నారు. అది కాకుండా సన్నధాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. దాణ్యాన్ని



కొనుగోలు చేసిన తర్వాత 48 గంటలలోపు రైతుల ఖాతాల్లో డబ్బు లు జమ చేయడం జరుగుతుందని అన్నారు. దళారులకు విక్రయించి మోసపోవద్దని తెలిపారు. నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలన్నారు. నిర్వాహకులుధాన్యం కొనుగోలు కేంద్రాలలో వసతులను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం సంధ్యారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, ఏపీఎం రవీందర్. సిసీలు యాదగిరి, స్వామి, సెంటర్ ఇన్ చార్జీలు, సెంటర్ కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంతన్న**

**- ఆసుపత్రి లో పేషెంట్స్ కు పండ్లు, బ్రేడ్స్ ప్యాకెట్స్ పంపిణి**

**- రక్తదానం చేసిన కాంగ్రెస్ నాయకులు**



**ఏటూర్ నాగారం నవంబర్ 08 ప్రజా జ్యోతి :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఏటూర్ నాగారం ,టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి. ఎ.రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి,బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్,మాజీ జడ్పీటీసీ నామ కరణ్ చంద్ గాంధీ, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చిటమట రఘు టౌన్ అధ్యక్షుడు ఎండి సులేమాన్ మాట్లాడుతూ.టిపిసిసి గా ఉన్న రేవంత్ రెడ్డి ని మాజీ సీఎం కెసిఆర్ గత అనేక ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేశారు.గత పదేండ్ల దొరల పాలన అవినీతి అక్రమాలను అంతముందించి ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ రెడ్డి ని అభినందించారు.రేవంత్ రెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమాలు ఫ్రీ బస్సు,ఆరోగ్య శ్రీ,ఉచిత కరెంటు,500 గ్యాస్ సిలిండర్, రెండు లక్షలు రుణమాఫీ,వరి క్వింటాకు 500 బోనస్,ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, %ూజ% వర్గీకరణ,మహిళ సంఘాలకు పెట్రోల్ బంకులు,మహిళలకు ఆర్ టి సి.బస్సులు,ఇందిరా మహిళా కాంటీన్లు,సోలార్ విద్యుత్ యూనిట్లు,హైడ్రా, చెరువులు సుందరికరణ,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్,30సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్,2లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు, 82 వేల ఉద్యోగ ఉపాధి కల్పన,ఫ్యూచర్ సిటీ,సాగు నీరు,త్రాగు నీరు, గ్రామ గ్రామాన సిసి రోడ్లు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ అని కొనియాడారు.ఇది కదా కాంగ్రెస్ ప్రజ పాలన సంక్షేమం అంటే.జైయహెూ కాంగ్రెస్ పార్టీ.జయహెూ రేవంతన్న అంటూ నినాదాలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద అభిమానంతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నగవత్ కిరణ్ ఆధ్వర్యంలో ముమ్మానేని రమేష్, నగవత్ కిరణ్,నాగేష్ బ్లడ్ బ్యాంకు కు బ్లడ్ డొనేషన్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, గంపల శివకుమార్. పడిదల హనుమంత్. నాగ రాజు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు,మాజీ జడ్పీటీస జడ్పీకో ఆప్షన్ సభ్యురాలు ఎండీ వలియాభి - సలీం,మండల మహిళా అధ్యక్షురాలు కర్ల అరుణ,మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్,మేడారం డైరెక్టర్ చామర్తి కిషోర్,శివాలయం చైర్మన్ మడుగురి ప్రసాద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల కేద్రం లో సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**టేకుమట్ల నవంబర్ 8 ప్రజాజ్యోతి న్యూస్ :**
టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద టేకుమట్ల టౌన్ కాంగ్రెస్అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి గౌడ్ ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి గౌడ్ బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ అభివృద్ధి ప్రదాత, ప్రజా సంక్షేమమే ధ్యేయం – అభివృద్ధియే తన లక్ష్యంగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం,రైతులకోసం,నిరుద్యోగ యువత కోసం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అందిస్తూ తెలంగాణకు నూతన దిశ చూపిస్తున్న దిశా నిర్దేశకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా సీఎం రేవంత్ రెడ్డి



సారాధ్యంలో ప్రతి ఒక్క హామీలు నెరవేరుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా మాజి అధ్యక్షులు బండ శ్రీకాంత్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య,ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్,పొన్నం సాంబయ్య,జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్. తోట గట్టయ్య. బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోడేటి కుమార్,బొల్లికొండ రాజయ్య,వంగ నరేష్,కొయ్యేలా చిరంజీవి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్,దూబాలభాస్కర్,ఎలవేనిరాజేందర్,బొల్లుసరోత్తం,తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నిరుపేద చిన్నారికి ఆర్థిక సహాయం

**కొడకండ్ల, నవంబర్ 08 (ప్రజాజ్యోతి) :**
బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారికి ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారు. వెలిశాల గ్రామానికి చెందిన షేక్ యాకు పాషా, రేష్మ ల రెండు సంవత్సరాల చిన్న కుమారుడు బైక్ యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడి, కాలు తొంటి వరకు విరిగింది. బాబు తల్లిదండ్రులు బండలు కొట్టి జీవనం సాగించే నిరుపేద కుటుంబానికి చెందినవారు. అకస్మాత్తుగా జరిగిన ఈ ప్రమాదం వల్ల కుటుంబం ఆర్థికంగా, మానసికంగా చాలా కుంగిపోయింది. వెలిశాల గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ గడ్డం సత్తయ్య కుమారుడు గడ్డం రాజీవ్ బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ యూట్యూబ్ వీడియోలు చూసి "ఈ సంఘం ద్వారా తప్పకుండా ఏదో ఒక సహాయం అందుతుంది" అనే నమ్మకంతో, సొసైటీ అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్న కుమార్ ని సంప్రదించారు. వెంటనే స్పందించిన అధ్యక్షుడు ప్రసన్నకుమార్ ఆ చిన్నారి పరిస్థితి, కుటుంబ పరిస్థితిని బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ వాట్సాప్ గ్రూప్ ద్వారా సభ్యులతో పంచుకున్నారు. సమాచారం తెలిసిన వెంటనే మిత్రులు అందరూ వెంటనే స్పందించి, ఫోన్ పే ద్వారా తక్షణమే 15,000 సేకరించారు. శనివారం బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు



వెలిశాల గ్రామానికి వెళ్లి వారికి 15000 ల ఆర్థిక సాయం అందజేసి, చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, ఆప్యాయంగా ఆదరించి, తమ మానవత్వాన్ని, సహృదయాన్ని,మరోసారి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఉపాధ్యక్షురాలు నర్మెట మమతా రాణి, ఎరుకలి రాజు, ఈసీ సభ్యులు చిలుసాని రవి, రాపోలు వేణు, కార్యదర్శులు మార్గం శారద, పసునూరి సురేష్, కార్యవర్గ సభ్యులు కొండ్రాతి నరేష్, మేడుదుల అశోక్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ చిన్నారికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### -కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు



**సంగెం,నవంబర్08(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 56వ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగం రమేష్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అచ్చ నాగరాజు,నరసింహ నాయక్,మాజీ ఎంపీపీ బొమ్మల కట్టయ్య,మండల ఉపాధ్యక్షులు గోపతి కట్టయ్య,మాజీ జెడ్పిటిసి వీరమ్మ,మండల యూత్ అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్,మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపతి రవి యాదవ్, జగన్నాథచారి,గుల్లపల్లి చంద్రశేఖర్,బాషిపాకసదయ్య,సురేందర్,జున్ను ాకయ్య,గుండేటి రాజేష్,పెంతల ప్రతాప్ రెడ్డి,గుండాల మొగిలి,మల్లికార్జున్ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తరిగొప్పుల నవంబర్ 8 ప్రజాజ్యోతి :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని, కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో తరిగొప్పుల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షుల సమన్వయంతో అంబేద్కర్ విగ్రహం వద్ద పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగామండల అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ,"రేవంత్ రెడ్డి నాయకత్వం వల్ల తెలంగాణలో నిజమైన ప్రజా పాలన ప్రారంభమైంది. పేదల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, రైతుల కోసం తీసుకుంటున్న నిర్ణయాలు, యువతకు ఇస్తున్న అవకాశాలు రాష్ట్రానికి కొత్త దిశ చూపుతున్నాయి. ప్రజల సమస్యల్ని నేరుగా విని వెంటనే స్పందించే నాయకత్వం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెలుగు, ప్రతి కుటుంబానికి భరోసా అందించే దిశగా రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. ఇలాంటి ప్రజానాయకుడి పుట్టినరోజును తరిగొప్పులలో ప్రజోత్సవంలా జరుపుకోవడం ప్రతి కార్యకర్తకు గర్వకారణం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి పుట్టినరోజును ఉత్సాహంగా జరుపుకున్నారు.

## అసంపూర్తిగా తాసిల్దార్ భవన నిర్మాణం

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**ఏటూర్ నాగారం నవంబర్ 08 ప్రజా జ్యోతిః**
మండల కేంద్రంలో తాసిల్దార్ భావన నిర్మాణం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. స్థానికంగా తాసిల్దార్ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు గత ఏడాదికాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని. తాసిల్దార్ కార్యాలయం ఎక్కడ ఉందో తెలియని పరిస్థితిలో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని ఆదివాసి సంఘం జిల్లా నాయకులు కాపుల సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నిత్యం ఉపయోగకరమైన తాసిల్దార్ కార్యాలయం భవనం నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం తాసిల్దార్ కార్యాలయం సామాజిక వైద్యశాల పరిసర ప్రాంతంలో నిర్వహిస్తున్నారని వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు కాలినడకన కార్యాలయానికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. అక్కడ అధికారులు స్థానికంగా అందుబాటులో లేకపోతే మరల కార్యాలయం చుట్టూ కాలినడకన తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఐటిడిఏ కార్యాలయం పక్కన అందుబాటులో ఉండే తాసిల్దార్ కార్యాలయం పనులు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలని కోరారు. లేనిపక్షంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం లు దశలవారీగా నిర్వహిస్తామని హెచ్చరించారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఒకరికి తీవ్ర గాయాలు**





**ఏటూర్ నాగారం నవంబర్ 08 ప్రజా జ్యోతి:** ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో 163వ జాతీయ ప్రధాన రహదారిపై లారీ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనదారుడు ఏటూర్ నాగారం మండల కేంద్రానికి చెందిన చిటమట రాజు 40 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మరో వ్యక్తి కరమ కంటి విష్ణు 45 సంవత్సరాలు తీవ్ర గాయాలు తగిలి కుడికాలు విరిగిపోవడం జరిగింది. స్థానిక గ్రామస్తులు అంబులెన్స్ కి సమాచారం అందించి ములుగు ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. మృతుడు రాజుకు ఇద్దరు ఆడపిల్లలు ఒక అబ్బాయి ఉన్నారు. రోడ్డు ప్రమాదంలో రాజు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. రోడ్డు ప్రమాదం సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ఎలాంటి ఫిర్యాదు అందలేదని తాడ్వాయి స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసుకొని సమగ్ర విచారణ చేపడతామని అన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలి

**- డీఎం అండ్ హెచ్ఓ డా. బి సాంబశివరావు**




**వరంగల్ సిటీ,నవంబర్ 08(ప్రజాజ్యోతి):** ప్రజలు వ్యాధి నిరోధక టీకాలు వేసుకుని వ్యాధులు రాకుండా నిరోధించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి సాంబశివరావు తెలిపారు. శనివారం నగరంలోని ఖిలా వరంగల్ మండలం తిమ్మాపూర్ పరిధిలోని అల్లిపురం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో పర్యటించి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల వయసు వరకు తీసుకోవలసిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి బిడ్డకు, గర్భిణీ స్త్రీకి షెడ్యూల్డ్ ప్రకారం వాక్సినేషన్ చేయాలని ఆదేశించినారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఈ వ్యాధి నిరోధక టీకాలు తీసుకొని ఎలాంటి వ్యాధులకు గురికాకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేయాలని, అసంక్రమిత సంక్రమిత వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా జ్వర వ్యాధిగ్రస్తులను గుర్తించి తగిన పరీక్షలు చికిత్సలు అందించాలని, ప్రతిరోజు చేసి రిపోర్టును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అందజేయాలని సిబ్బందికి తెలిపారు. ఆశ కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు తమ విధులను సక్రమంగా నిర్వహించి సమయపాలన పాటించాలని అన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా ఆరోగ్య పద్ధతులను తెలుసుకొని పాటించి వ్యాధులకు గురి కాకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, ఆరోగ్య కార్యకర్త, సీసీ నాగరాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొందిన డా. కంచ ప్రసాద్



**వరంగల్ సిటీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన డాక్టర్ కంచ ప్రసాద్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొంది ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు కం 13వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి గా హైదరాబాద్ లో నియమితులయ్యారు. కంచ ప్రసాద్ రంగశాయిపేటలో హైస్కూల్, ఇంటర్ విద్యను పూర్తిచేసుకుని వరంగల్లో డిగ్రీ తోపాటు కాకతీయ యూనివర్సిటీ నుండి ఎల్ ఎల్ బి, గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో ఎల్ ఎల్ ఎం విద్యను పూర్తి చేసుకున్నాడు. 2010 వ సంవత్సరంలో హుస్నాబాద్ లో జూనియర్ సివిల్ జడ్జిగా నియమితులై హుజురాబాద్, బెల్లంపల్లిలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహించినారు. అనంతరం 2019 వసంవత్సరంలో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది ఆదిలాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా, కరీంనగర్, జగిత్యాల జిల్లాలతో పాటు, ప్రస్తుతం పదవ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గా సికింద్రాబాద్లో విధులను నిర్వహిస్తున్నాడు. ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలోనే పదోన్నతి లభించడం జరిగినది. కంచ ప్రసాద్ న్యాయశాస్త్ర విభాగంలో జువైనల్ జస్టిస్ సిస్టం ఇన్ ఇండియా ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఫంక్షనింగ్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం మీద రీసెర్చ్ చేసి థీసిస్ సమర్పించినందుకు గాను ఇటీవల కాకతీయ యూనివర్సిటీ వారు కంచ ప్రసాద్ కి డాక్టరేట్ అవార్డును రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ప్రధానం చేసినారు. పదోన్నతి పొంది మంగళవారం హైదరాబాదు ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు కం 13వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగా బాధ్యతలు స్వీకరిస్తున్నందున 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మా ప్రాంత వాస్తవ్యుడు కావడం మాకు చాలా సంతోషకరమని ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ కంచ ప్రసాద్ కి వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎలుకుర్తి ఆనంద్ మోహన్, 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, రంగసాయిపేటలోని కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహరాములు, ప్రగతి పరపతి సంఘం అధ్యక్షులు కంచ సాంబయ్య, మిత్ర పరపతి సంఘం అధ్యక్షులు చిగిరి కుమార్ లతో పాటు మిత్రులు బుక్క సతీష్ కుమార్, దామెరకొండ కరుణాకర్, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, బివి రామకృష్ణ ప్రసాద్, శివారపు సురేష్ బాబు, దేవులపల్లి కమలాకర్, మండల హేమంత్, చందా దామోదర్, బక్కి శ్యామ్, శంకేసి గణేష్, శంకేసి సుధాకర్, కొక్కొండ భాస్కర్, మాడుగుల రాజ్ కుమార్, పాలడుగుల హరికుమార్, బక్కి రాజేందర్, కంచ రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# వరద ముంపులో సేవలు అందించిన పారిశుద్ధ్య సిబ్బందికి ప్రోత్సాహకాలు

**- నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- పారిశుద్ధ్య సిబ్బంది, డ్రైవర్ లకు రూ.1000 అందజేయాలని నిర్ణయం**

**- పారిశుద్ధ్య సిబ్బంది రెండు సార్లు హాజరు నమోదు చేసేలా చర్యలు**

**- హార్టికల్టర్, నీటి సరఫరా సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందికి జీ.ఓ నెం.16 ప్రకారం వేతనాలు**



**వరంగల్ సిటీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరద ముంపులో విస్తృతమైన సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పారిశుద్ధ్య సిబ్బంది, డ్రైవర్ లకు వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు శనివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కమిషనర్ తాను ఇందుకోసం చర్యలు చేపట్టి సిబ్బందికి ప్రోత్సాహకం అందేలా చూస్తామని, ఇదే క్రమంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో హార్టికల్చర్, నీటి సరఫరాలో పనిచేసే సిబ్బంది కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారంగా (జీఓ నెం.16 ప్రకారం) మలేరియా విభాగ సిబ్బందికి పెంచిన విధంగా పెండింగ్ అప్రూవల్ చేసి చెల్లించడం జరుగుతుందని, జవాన్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారికి కూడా స్కిల్డ్ లేబర్ కింద కౌన్సిల్ ద్వారా అప్రూవల్ తీసుకుని జీఓ నెం.16 ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుందని అన్నారు. బల్దియాకు చెందిన భారీ (హెవీ వెహికిల్స్) వాహనాలు నడిపే సిబ్బంది వేతనాల పెంపు కోసం గతంలోనే ప్రతిపాదించిన ఫైల్ కు కౌన్సిల్ ఆమోదం తెలుపడం జరిగిందని, ఈ క్రమంలో వారికి కూడా వేతనాలు పెంచడం జరుగుతుందని, కార్మికులకు సంబంధించిన సమస్యలను తీరుస్తామని, 61 సం.లు పైబడి అనారోగ్యానికి గురైన సిబ్బంది కి మెడికల్ గ్రౌండ్స్ లో భాగంగా వారి స్వీయ ఆమోదం మేరకు వారి కుటుంబీకులను విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందని, ఇందుకోసం తేదీని త్వరలో ప్రకటిస్తామని, సంవత్సరంలో మూడు కాలాలకు అనుగుణంగా వర్షాకాలంలో సిబ్బందికి రెయిన్ కోట్ లు అందించడం, చలికాలంలో స్వెట్టర్ లు (చలి కోట్లు), దుప్పట్లు, వేసవి కాలంలో టోపీలు అందిస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది రక్షణ కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఈ కిట్లు) క్రమం తప్పకుండా అందజేస్తున్నామని, చలికాలం మొదలైనందున త్వరలో స్వెటర్లు అందజేస్తామని, ఇందుకోసం అధికారులు సమగ్ర సమాచారంతో ఫైల్స్ ను తయారు చేసి వెంటనే ఆమోదం కోసం పంపాలని ఆదేశించామని తెలిపారు. ఇవే కాకుండా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలనే సంకల్పంతో గతంలో మాదిరిగా రెండు (షిఫ్టు) పూటలు (ఉదయం, మధ్యాహ్నం) మాత్రమే బయోమెట్రిక్ అటెండెన్స్ వేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు కార్పొరేషన్ తరపున చేయూత అందిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వం తరపు నుండి కూడ నష్టపరిహారం అందేలా చూస్తామని, ఇందుకోసం ప్రభుత్వానికి లేఖ రాశామని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కార్పొరేట్ ఆసుపత్రులతో సమన్వయం చేసుకుంటూ అన్ని రకాల పరీక్షలు నిర్వహించడంతో పాటు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల సహకారంతో పారిశుద్ధ్య సిబ్బందికి సంపూర్ణ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.

# చిన్నారి దీక్షితను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నల్లబెల్లి / నవంబర్ 8( ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గొల్లపల్లె గ్రామంలో నూతన వస్త్రలంకరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన కద్దూరి రాజు%-%గీత దంపతుల కుమార్తె దీక్షిత నూతన వస్త్రలంకరణ ఫంక్షన్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారిని ఆశీర్వదించిన ఆయన, దీక్షితకు విజ్ఞానవంతమైన భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెండెం రామానంద్. మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్ గౌడ్. గ్రామ పార్టీ అధ్యక్షులు. మాజీ సర్పంచులు. గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.